## కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం





**తొలి సమయం, వనపర్తి మార్చ్ 27**

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గోపాల్ పేట్ మండల కేంద్రంలో కోదండ రామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకలను కోదండ రామాలయ ఉత్సవ కమిటీ కల్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోష కరమైన విషయం అన్నారు. ఇలాంటి వేడుకల్లో స్వామివారి ఆశీస్సులు పొందడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ధర్మానికి ప్రతీక సత్యానికి ప్రతిరూపం మనిషిగా ఎలా జీవించాలో చూపించిన ఆదర్శమూర్తి శ్రీరామస్వామి . శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముని దయతో నియోజకవర్గ ప్రజలు ఆనందం, ఆరోగ్యం ఐశ్వర్యం తో చల్లగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి,వనపర్తి మండల అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ, పాండు రావు, విజయ భాస్కర్ రెడ్డి, మణిగిల్ల బాల్ రాజు, సిరివాటిసురేష్ పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ వైద్యం సామాన్యులకు భారం కాకూడదు పేదల పక్షాన ప్రభుత్వం: మంత్రి సీతక్క

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**తొలి సమయం కొత్తగూడ 27 మార్చి 2026**

కొత్తగూడ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి () ద్వారా మంజూరైన చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) ఘనంగా లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులకు ఈ సాయం పెద్ద భరోసాగా నిలిచింది.మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఆపద సమయాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి అభాగ్యులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పైసా ఖర్చు లేకుండా సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.చెక్కుల పంపిణీ అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడిన మంత్రి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "కార్పొరేట్ వైద్యం సామాన్యులకు భారం కాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తోంది. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం." మంత్రి సీతక్కఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉదయం వేళ ఉలిక్కిపడిన గ్రామం ఎలుగుబంటి వెంటాడటంతో పరుగులు

### తాళ్లబోడు అడవినుంచి వచ్చిన ఎలుగుబంటి భయం గ్రామంలో కలకలం

### చెట్లెక్కి ప్రాణాలు దక్కించుకున్న గ్రామస్తులు



**తొలి సమయం కొత్తగూడ 27 మార్చి 2026**

కొత్తగూడ మండలం బొత్తవాని గూడెం గ్రామ శివారులో ఉదయం వేళ తీవ్ర కలకలం చోటుచేసుకుంది. సమీపంలోని తాళ్లబోడు అటవీ ప్రాంతం నుంచి ఆహారం కోసం సంచరిస్తూ వచ్చిన ఒక ఎలుగుబంటి గ్రామ పరిసరాల్లోకి ప్రవేశించి గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసింది.ఉదయం బహిర్భూమికి వెళ్లిన కొంతమంది గ్రామస్తులు ఎలుగుబంటిని అకస్మాత్తుగా ఎదుర్కొన్నారు. వారిని గమనించిన ఎలుగుబంటి వెంటాడటంతో ప్రాణాల భయం పట్టుకుంది. తప్పించుకోవడానికి మార్గం లేక సమీపంలోని చెట్లపైకి ఎక్కి గంటల పాటు అక్కడే గడపాల్సి వచ్చింది.గ్రామస్తుల అరుపులు విన్న రైతులు, స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని గట్టిగా కేకలు వేయడంతో ఎలుగుబంటి తిరిగి అడవిలోకి వెళ్లిపోయింది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రామ పరిసరాల్లో పర్యవేక్షణ చేపట్టి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అడవి జంతువులు గ్రామాల వైపు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జల్ జమీన్ జంగిల్ కోసం జీవితం అర్పించిన జ్యోతి: కుంజ రాము

### - ఏ ఎల్ టి వ్యవస్థాపకుడు కుంజ రాము 22వ వర్ధంతి







**తొలి సమయం కొత్తగూడ 27 మార్చి 2026**

కొత్తగూడ మండలం మోకాళ్లపల్లి గ్రామం ఒక రోజు పాటు స్మృతుల, స్ఫూర్తుల, సంకల్పాల వేదికగా మారింది. ఆదివాసీ హక్కుల కోసం జీవితం అర్పించిన ఆదివాసీ లిబరేషన్ టైగర్ () వ్యవస్థాపకుడు కుంజ రాము 22వ వర్ధంతి సందర్భంగా గ్రామం అంతా ఉద్యమ గీతాలతో మార్మోగింది. గ్రామ ప్రవేశం నుంచి స్థూపం వరకు పూల అలంకరణలు, బానర్లు, నినాదాలతో ఒక స్మారక వాతావరణం నెలకొంది.కుంజ రాము స్థూపాన్ని పూలమాలలతో అలంకరించి, చిన్నారులు ఆయన చిత్రపటాన్ని మోసుకుంటూ గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మొత్తం "జల్‌జమీన్‌జంగిల్" నినాదాలతో ప్రతిధ్వనించింది. అనంతరం గ్రామస్తులు, ఉద్యమకారులు, నాయకులు కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఆయన సతీమణి, రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై భావోద్వేగ నివాళులు అర్పించారు. సభలో రచయిత శ్రీనివాస్ రచించిన "అడవిడివిటీలు కుంజ రాము సీతక్క" పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. 14 ఏళ్ల వయస్సులోనే అన్యాయానికి ఎదురు నిలిచిన బాలుడుఅడవుల మధ్య పెరిగిన రాము, తన చుట్టూ జరుగుతున్న భూముల దోపిడీ, గిరిజనులపై అన్యాయాలను చిన్న వయస్సులోనే గమనించాడు. కేవలం 14 ఏళ్లకే ఉద్యమ బాట పట్టాడు. తుపాకి పట్టిన చేతిలోనే పుస్తకం పట్టి చదువుకున్నాడు. విద్యను ఆయుధంగా మార్చుకుని, తన ప్రజల హక్కుల కోసం పోరాడిన అరుదైన నాయకుడిగా ఎదిగాడు.

**జల్ జమీన్ జంగిల్: నినాదం నుంచి ఉద్యమం**

"జల్, జమీన్, జంగిల్" ఇది ఒక నినాదం మాత్రమే కాదు, ఆదివాసీ ఆత్మగౌరవానికి చిహ్నం. ఈ ప్రాంతంలో గిరిజనులు తమ భూములపై హక్కులు సాధించేందుకు కలిగిన చైతన్యం వెనుక కుంజ రాము కృషి ఉన్నదని పలువురు స్మరించారు. గ్రామాల నుంచి అడవుల దాకా ఆయన అడుగుజాడలు పోరాట చరిత్రగా మిగిలాయి.

**బుల్లెట్ నుంచి బ్యాలెట్ దాకా ప్రజాసేవే**

పరమావధిపోరాట మార్గం నుంచి ప్రజాస్వామ్య మార్గం దాకా వచ్చిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. "బుల్లెట్ నుంచి బ్యాలెట్ దాకా" వచ్చిన నాయకుడిగా, ప్రజల మధ్యే జీవించి, ప్రజల కోసమే ఆలోచించిన నాయకుడిగా కుంజ రాము నిలిచాడు. ఉద్యమం ఆయనకు లక్ష్యం కాదు ప్రజల గౌరవ జీవితం ఆయన ధ్యేయం. మంత్రి సీతక్క భావోద్వేగ నివాళి మంత్రి సీతక్క మాట్లాడుతూ,"అక్కడ శ్రీరాముడి వివాహం జరుగుతుంటే, ఇక్కడ ఈ రాముడి వర్ధంతి నిర్వహించుకోవాల్సి రావడం హృదయ విదారకం," అని అన్నారు. చిన్న వయస్సులోనే ఉద్యమంలో అడుగుపెట్టి, చదువును ఆయుధంగా మార్చుకుని ప్రజలకు అంకితం చేసిన నాయకుడు కుంజ రాము అని ఆమె కొనియాడారు. కుమురం భీం స్ఫూర్తిని ఆచరణలో చూపించిన యోధుడు రాము అని పేర్కొన్నారు.

**పుస్తక ఆవిష్కరణ పోరాట చరిత్రకు లిఖిత రూపం**

"అడవిడివిటీలు కుంజ రాము సీతక్క" పుస్తక ఆవి ష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పుస్తకం ద్వారా రాముడి జీవితం, ఆయన పోరాటం, ఆదివాసీ హక్కుల సాధనలో చేసిన త్యాగాలు తదితర అంశాలు యువ తరానికి స్ఫూర్తి కలిగిస్తాయని సభలో పలువురు అభిప్రాయ పడ్డారు.

**గ్రామం మొత్తం స్మారక వేదికగా**

మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మోకాళ్లపల్లి ఆ రోజు ఒక స్మారక వేదికగా మారి, ఆదివాసీ పోరాట చరిత్రను మరోసారి సజీవం చేసింది.కుంజ రాము ఒక వ్యక్తి కాదు ఒక ఉద్యమం. ఒక పేరు కాదు ఒక చరిత్ర. ఒక స్మృతి కాదు ఒక స్ఫూర్తి. ఆయన చూపిన దారి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని సభలో పాల్గొన్నవారు ఘనంగా స్మరించారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







**తొలి సమయం, వనపర్తి మార్చ్ 27**

శ్రీరామా నవమి దేశానికి ఐక్యత, ధర్మబలం అందించాలని ప్రతి పౌరుడు సుఖశాంతులోషాలతో ఉండేవిధంగా శ్రీ రాముణ్ణి ఆశీస్సులు ఉండాలని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు.శ్రీరామ నవమి సందర్భంగా ఈరోజు పలు ఆలయాలలో నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో గౌ రవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి పట్టణంలో గల సాయి నగర్ కాలనీలో( రామాలయం ) ఉన్న శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనే య స్వామి వారి దేవాల యంలో అలాగే పట్టణంలో, మర్రికుంట, లక్ష్మి నరసింహ కాలనిలో, కే డి అర్ నగర్ లో, రాజానగరం లో, నాగవరంలో, పీర్ల గుట్టలో, 23వ వార్డులో, బాలానగర్(రామ్ నగర్) లో, గాంధీనగర్ ప్యాటగడ్డ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్నికి మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులతో ముచ్చటించి అన్న ప్రసాద స్వీకరించారు. మాజీ మంత్రి గారి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నీలస్వామి, గులాం ఖాదర్, విష్ణు సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కౌన్సిలర్ స్పీకర్ చింటూ, స్వాతి హరిబాబు, శిరీష రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద,విజయ్ నిర్మలమ్మ, నాగన్న యాదవ్, స్టార్ రహీం, సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, గౌడ నాయక్, చిట్యాల రాము, కుమ్మరి యాదమ్మ సత్యం,రమేష్ నాయక్, బాలరాజు, ఆరిఫ్, పాషా, సుధాకర్, వెంకటేశ్వర్ గౌడ్, పెద్దముకుల రవి, కరుణాకర్, వెంకట్ స్వామి, భాను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ జట్టు కప్పు కైవసం

### ఉత్కంఠభరిత ఫైనల్లో అద్భుత విజయం



**తొలి సమయం కొత్తగూడ 27 మార్చి 2026**

ప్రగతి యువజన సంఘంపోలారం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్‌ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరిత ముగింపుకు చేరుకుంది. రెండు నెలల పాటు సాగిన ఈ పోటీలలో అనేక జట్లు ప్రతిభ చాటగా, చివరికి కొత్తగూడ జట్టు విజేతగా నిలిచి కప్పును కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్ ఆరంభం నుంచి చివరి బంతి వరకు ప్రేక్షకుల్ని ఉత్కంఠకు గురిచేసింది. ప్రతి పరుగుకూ, ప్రతి బంతికి నరాలు బిగుసుకునేంత టెన్షన్ నెలకొంది. ఇరు జట్లు సమానంగా పోరాడగా, చివరి క్షణాల్లో కొత్తగూడ ఆటగాళ్లు చూపిన ధైర్యం, పట్టుదల, సమన్వయం మ్యాచ్‌ను తమవైపు తిప్పింది.జట్టు ఆటగాళ్లు కనబరిచిన పోరాటస్ఫూర్తి, క్రమశిక్షణ, టీమ్‌వర్క్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ విజయం వెనుక జట్టు సభ్యుల కఠోర సాధన, సమష్టి కృషి స్పష్టంగా కనిపించింది.ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన కొత్తగూడ జట్టుకు మొదటి బహుమతిగా కప్పుతో పాటు రూ.40,000 నగదు ప్రదానం చేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30,000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా జె.ఎల్.ఎన్.వై.సి అధ్యక్షులు మల్లెల రణధీర్ కొత్తగూడ జట్టును అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్య చైతన్యం పెరుగుతాయని ఆయన తెలిపారు. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, పాల్గొన్న జట్లను స్థానికులు అభినందించారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన శాలివాహన (కుమ్మరి) బాల్రాజ్ ,ప్రవీణ్ కుమార్



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 27**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ శాలివాహన కుమ్మరి నన్నూరు నాగన్న మనవలు బాలరాజ్, ప్రవీణ్ కుమార్ దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు .కాబట్టి బాల్రాజ్ ,ప్రవీణ్ కుమార్ గారు తండ్రి క్రీస్తు శేషులు కుమ్మరి ఆంజనేయులు జ్ఞాపకార్థం పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు 10వేల రూపాయలు గ్రామ పెద్దలకు దేవాలయ మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సూరగౌని ఎల్ల గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గారు మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుమ్మడం కృష్ణయ్య గారు ఈ పరశురాముడు కుమ్మరి గోపాల్ ఎరుకలి ముత్యాలు కుమ్మరి బాబు ఆంజనేయులు కుమ్మరి నాగన్న బోయ ఆనంద్ కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం మరిచిన భర్త

### భార్యపై కర్రతో దాడి తలకు తీవ్ర గాయం

### తప్పిన ప్రాణాపాయం



**తొలి సమయం కొత్తగూడ 27 మార్చి 2026**

కొత్తగూడ మండల కేంద్రంలో అర్ధరాత్రి కుటుంబ కలహం హింసకు దారితీసి ఓ మహిళ తీవ్రంగా గాయపడిన ఘటన కలకలం రేపింది. మద్యం మత్తులో ఉన్న భర్త, తన భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె తలకు తీవ్రమైన గాయం ఏర్పడి రక్తస్రావంతో కుప్పకూలిపోయింది.స్థానికంగా నివసించే శివరాత్రి శైలజకు భర్తతో గత కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. గురువారం అర్ధరాత్రి (శుక్రవారం తెల్లవారుజామున) సుమారు 1 గంట ప్రాంతంలో భర్త మద్యం సేవించి ఇంటికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా భార్యాభర్తల మధ్య వాగ్వాదం చెలరేగి, ఆగ్రహంతో భర్త కర్రతో దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో శైలజ తలకు గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది.సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుంది. బాధితురాలికి వెంటనే ప్రథమ చికిత్స అందించి, రక్తస్రావాన్ని నియంత్రించారు. అనంతరం ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతుండగా, కుటుంబ కలహాలు ఇలాంటి హింసాత్మక పరిణామాలకు దారితీయకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది